శ్రీ సీతారామ శతకము

13353

శ్రీ సద్గురుభ్యో నమః.

శ్రీ సీతారామశతకము

ఇది

చింతపల్లి రామకృష్ణమూర్తిశాస్త్రి

ప్రణీతము.

చిల్లపాలెం కోదండరామునిచే

పరిష్కృతము.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రితము.

500 ప్రతులు.

వెల రు 0—2—6.

1917.

పీఠిక.

[illegible]

[illegible]

[illegible]

ఇట్లు,

[illegible] సత్యనారాయణ [illegible].

శ్రీసద్గురుభ్యోన్నమః.

శ్రీపంచవక్త్రవీరహనుమతేన్నమః.

శ్రీసీతారామశతకము.

* శ్రీమహావిష్ణుస్తుతి. *

క. శ్రీమన్మహిమోద్దామా!
సామనసస్తోత్రనామ! ♦ శాంత్యభిరామా!
యామనిపట్టణధామా!
జీమూతసదృశధామ! ♦ సీతారామా!

క. శ్రీమద్గుణకృత్స్నక్షేమా!
కామారివిచింత్యభూమ! ♦ ఖండితకామా!
రామా! సౌందర్యరమా
సీమా! కాకుత్స్థరామ! ♦ సీతారామా! 2

♦ శ్రీమహేశ్వరస్తుతి. ♦

క. ఈశ్వరునిసంస్తుతించెద,
నైశ్వర్యములొసఁగ, గ్రంథ ♦ మమలముఁగాఁగన్,
విశ్వప్రసిద్ధిఁగన, హా
స్త్రీశ్వరభయహరణనామ! ♦ సీతారామా! 3

* శ్రీబ్రహ్మస్తుతి. *

క. కాంచనగర్భుని వేఁడెదఁ
నంచితదీర్ఘాయు ; వవిర♦ళారోగ్యములన్
గాంచఁగఁ; మునుతాటకిశి
క్షించినకోదండరామ! ♦ సీతారామా! 4

* శ్రీవీరాంజనేయస్తుతి. *

క. ధీయుతుని, నాంజనేయునిఁ,
బాయకనుతియింతు లలిత ♦ వాగ్జృంభణకై;
శ్రేయములొసఁగఁ గపీంద్రుని;
శ్రీయుతకైవల్యధామ! ♦ సీతారామా! 5

* శ్రీవిఘ్నేశ్వరస్తుతి. *

క. గణపతిఁ బీయూషాంధస
గణపతిభజియింతు వాక్య ♦ ఘనప్రౌఢతకున్!
వినయత నమ్రుఁడనయి; భ్రా
జనవీనయశోచ్ఛసీమ! ♦ సీతారామా! 6

* శ్రీసరస్వతీస్తుతి. *

క. వాణిని, సంరక్షితగీ
ర్వాణిని, మదరాజకీర♦వాణినిఁదలఁతున్;
రాణఁదిలకించుభక్తిని;
సేనానీవినుతనామ ! ♦సీతారామా! 7

* శ్రీసద్గురుస్తుతి. *

క, భువిని, గుడిపూడి పూర్ణయ
కవి, మద్గురు, నతులయశుని ♦ ఘనతరర క్తిఁ,
స్తవ మొగిఁ జేతుఁ బ్రసిద్ధిగ;
శివనుత రణరంగభీమ! ♦ సీతారామా! 8

* శ్రీయస్మత్పితృస్తుతి. *

క. అబ్రాసిస్థైర్య ! వేంకట
సుబ్రహ్మణ్యావధాని ! ♦ శుభయుతుఁ ద్రైవిద్యా
ర్యబ్రాభవుఁ బితృఁ దలఁచెద
శ్రీబ్రహ్మోపాస్య! రామ! ♦ సీతారామా! 9

* మన్మాతృస్తుతి. *

క. మాద్రీ; కుంతీ; ధాత్రీ;
మాద్రిఁ! ద్రిశక్త్యుపమాన ♦ పాతివ్రత్యన్;
భద్రధి; వేంకమ! మత్ప్రసుఁ!
జిద్రూపా! తలఁతుఁ బ్రేమ; ♦ సీతారామా? 10

* శ్రీసంస్కృత మహాకవిస్తుతి *

క. భాసితముగ వాల్మీకిని,
వ్యాసుని! ఘనకాళిదాసు, ♦ వాక్సిద్ధికినే,
వాసిగ నిరతము సంస్తుతిఁ
జేసెద; ముఖవిజితసోమ! ♦ సీతారామా? 11

* శ్రీ యాంధ్రమహాకవిస్తుతి *

క. వ్యాసరచితభారతశ్రుతి
భాసిలనాంధ్రోక్తి నెరసి ♦ వసుధం బొగడ్తన్
వాసిగఁ గను బుధవర్యులఁ
జేసెద నుతి; విమలనామ! ♦ సీతారామా? 12

* కుకవినిరాకరణ *

క. లలితాంగసౌష్ఠవాంచ
త్కళావిసర్జనుల; దుష్ప♦దక్రమ రణవాం
ఘాలఁ, గుకవిముక్తికంబులఁ
జెలఁగి తిరస్కారణఁ జేతు; ♦ సీతారామా? 13

* మత్స్యావతారము *

క. శ్రుతులఁ గొని జలధిఁ జొరఁగని;
ధృతిఁ జని సోమకునిఁ జంపి ♦ నెఱమత్స్యమవై;
శ్రుతులఁ బ్రజాపతికియ్యవె;
క్షితిపతి! రఘువర్య! ప్రేమ; ♦ సీతారామా! 14

* కూర్మావతారము *

క. సురలు, దనుజులు సుధాబ్ధిని
తఱి గట్టుగ, రజ్జు ఫణిగ ♦ దరువఁ గమఠమై!
గిరిఁ దాల్చి యమృతమొసఁగవె
స్థిరమతి! యమరులకు? రామ! ♦ సీతారామా! 15

* వరాహావతారము *

క. భూమినిఁ జాపగఁ జుట్టి మ
హామదమునఁజనెడు దుష్టు ♦ నడఁచియుఁ గిటిరూ
పై మహి దక్షిణదంష్ట్రను
క్షేమముగానిడవె; రామ! ♦ సీతారామా! 16

* నరసింహావతారము *

క. సురవైరిఁ గనకకశిపుని;
హరియింపవె; యుక్కుకంబ♦మందు నృహరివై
వరలి, దురంబున; దత్సుతు
సిరులిడి బ్రోవవె; సునామ! ♦ సీతారామా! 17

* వామనావతారము *

క. వామనుఁడవై బలీంద్రుని
చే మహిఁ ద్రిపదములుఁగొని, ప్ర♦సిద్ధిగ జగముల్
వే మఘువునకిడి; యబ్బలి
స్థేమతఁద్రొక్కవె; సునామ! ♦ సీతారామా! 18

* పరశురామావతారము *

క. పోరున నరవరశిరములఁ
గ్రూరతఖండించి గండ్ర♦గొడ్డఁట, భృగురా
మా! రుధిరతఁబితృతర్పణ
చే రహినొందవె; సునామ! ♦ సీతారామా? 19

* సీతారామావతారము *

క. ఘోరునఁ దాటకఁ దునిమియు,
ధీరత హరువిల్లువిఱిచి; ♦ దిటవుగ రణమం
దారావణ ఘటకర్ణులఁ
జీరవె; రణరంగభీమ! ♦ సీతారామా? 20

* బలరామావతారము *

క. ఖలుల నఘ, శకట, ధేనుక,
ప్రలంబ, చాణూర, వత్స, ♦ బక, ముష్టికులన్,
బలరామ కృష్ణరూపులఁ
జెలఁగియుఁ జంపవె; సునామ! ♦ సీతారామా? 21

* బుద్ధావతారము *

క. గిరిపోలు కేశియూశరు
వరనోటన్ జేయుదూర్చి ♦ వడిఁగడుపంగన్;
మరిఁ జొన్పి పెంచియుం, గు
క్షిరహిఁబగుల్చవె; సునామ! ♦ సీతారామా? 22

* కల్క్యావతారము *

క. కృతయుగమురాగ; సౌంద
ర్యత్రై; బాహ్లీకశాద ♦ మనిచి యలఁద్గులా
గతి మ్లేచ్ఛలోహితప్లుతి
క్షితిఁజేయవె; కలికిరామ! ♦ సీతారామా? 23

క. అతులిత మదనవిలాసా!
తత లలితగుణప్రకాశ! ♦ దైత్యవినాశా!
పతితపవిత్ర! హరీ! యా
శ్రితపోష! యతీతభూమ! ♦ సీతారామా! 24

క. పతికఠినశాపవశమున;
సతినికషముగాఁగఁ బదర♦జ స్పర్శనచే;
సతిఁజేసి కరుణఁబ్రోవవె;
స్థితమతి! నుతులొంది; రామ! ♦ సీతారామా! 25

క. చతురానన జనక! లస
చ్చతుర్భుజ! సుమేరుధీర! ♦ శ్యామలదేహా!
శతమన్యునుత పదాబ్జా!
జితకామ! యమేయనామ! ♦ సీతారామా! 26

క. భూతేశస్తుత! మురహర!
నాతాశనరాజశయన! ♦ వనరుహనయనా!
పాతకతిమిర దివాకర!
జేతృమహఃపరశురామ! ♦ సీతారామా! 27

త్రిప్రాసము. క. పవమానసూనసంస్తవ!
నవమానవతీయసంగ! ♦ నవ్యశుభాంగా!
యవమానింపక బ్రోవుము;
శివమానిత వినుతనామ! ♦ సీతారామా! 28

క. అవిరతమహాబలాఢ్యా !
భవసముదయఘనయరణ్య ♦ బడబానల ! బ్రో
వవె ; హరి ! నినునమ్మితి ; బ్రా
జితచో చాతుర్యధీమ ! ♦ సీతారామా ? 29

క. నవనీతచోర ! ధీరా !
కువలయఘన దివ్యనేత్ర ! ♦ కోమలగాత్రా !
సవినయముగ నినువేడితి ;
శివద ! యశోవిభవధామ ! ♦ సీతారామా ? 30

క. భూవలయ భారవాహక !
బ్రోవర ; జలశాయి ! పరమ ♦ పురుష ! ముకుందా !
దావవిభావసుభక్షిత !
సేవక జన వినుతనామ ! ♦ సీతారామా ? 31

క. గోవర్ధనగిరి సంభృత !
పావనకర ! భవ్యనామ ! ♦ పరిపంథిహంతా !
భావజజనకా ! హరి ! ని
సేవనొనర్చెద ; సునామ ! ♦ సీతారామా ! 32

క. భావజజనకా ! మురహర !
దేవ ! మహాత్మా ! సురేశ ! ♦ దితిసుతనాశా !
గోవింద ! గోపబాలక !
శ్రీ విలసితవత్స ! రామ ! ♦ సీతారామా ! 33

ద్విప్రాసము ; క. మధురాక్షస మదభంజన !
మధురాలాపా ! ప్రమోద ♦ మానసభరితా !
మధురాపురవాసా ! భ్రా
జి ధరామరతోషనామ ! ♦ సీతారామా ! 34

క. భూధవ ! బుధహిత ! విధు ! దా
మోదర ! వనమాలి ! కృష్ణ ! ♦ మునిజనపోషా !
వేధృజనకా ! సురార్చిత !
చేదీశాంతక ! సునామ ! ♦ సీతారామా ! 35

క. రాధాహృదబ్జమధుప ! వి
రాధాద్యాస్రపఘనగ్రా ♦ ప్రళయానిల ! స
ద్బోధస్వాంతుగఁ జేయుము ;
శ్రీధర ! సాకేతధామ ! ♦ సీతారామా ! 36

క. వేదాంతప్రభుఁడవీవే !
వేదస్థుఁడవీవె ; వేద ♦ వేద్యుఁడవీవే ;
వేదంబునీవె ; యచ్యుత !
శ్రీద ! కబంధకవిరామ ! ♦ సీతారామా ! 37

క. ఘనముగఁ బ్రస్తరవర్షం
బున జిష్ణుఁడు ముంప గోష్ఠపు ♦ బాలుపున, గోవ
ర్ధనగిరిఁ గెంగేలనుదా
ల్చిన ; హరి ! ననుఁబ్రోవు ; రామ ! ♦ సీతారామా ! 38

క. క్రూరుఁడగు ద్విజుఁడు సూనుని
నారాయణయనుచుఁ బిలువ ♦ నఘములడఁచి వే
ఢీరత ; మోక్షమొసంగవె ;
శ్రీరఘువర ! వైరిభీమ ! ♦ సీతారామా ? 39

క. దారిద్ర్య గహనదహనా !
కోరి పదాబ్జములు భక్తిఁ ♦ గొలిచెద నెపుడున్,
నేరములనిడక బ్రోవవె,
జేరితి నీదరికి, రామ ! ♦ సీతారామా ? 40

క. వారిజనాభా ! బ్రోవర,
మారజనక ! శూర ! చనక, ♦ మరివచ్చి ననున్
గారుణ్యదృష్టిఁ గనుఁగొని,
సీరిజఘున్యజ ! సునామ ! ♦ సీతారామా ? 41

క. సూరిజనవినుత ! సురహిత !
శౌరి ! సుఖానందభావ ! ♦ సత్యాధారా !
వీరావతార ! నరహరి !
శ్రీరంగ ! సుధాబ్ధిధామ ! ♦ సీతారామా ? 42

క. పారావారవిహారా !
పారా వారణ భుజప్ర ♦ బలమత్తసమ
స్తారిచయగహనసప్తా
ర్చీ! రాజిత ధైర్యసీమ! ♦ సీతారామా ? 43

క. ఆరావణముఖదైత్యుల;
ధీరతఁగడుహతముఁజేసి; ♦ దివిజులుపొగడన్;
నారీరత్నముఁజేకొని;
చేరవె, స్వపురముకు; రామ! ♦ సీతారామా? 44

క. నారద, సనక, సనందన,
ధీరమునిప్రభృతివినుత! ♦ దివ్యయశోజిత్,
సారసితాబ్జ, హిమాంశు,
క్షీరార్ణవ, రమ్యధామ! ♦ సీతారామా? 45

క. వారణవరఘనదుఃఖుని
వారణ! కల్యాణగుణ!న ♦ వారణశౌర్యా!
చారణకిన్నరపతినుత!
శ్రీరంజితవత్ససీమ! ♦ సీతారామా? 46

క. ఉరుతరదుష్టవిదారణ!
నరకాంతక! వాసుదేవ! ♦ నరసఖ!మహిభృ
ద్వరధర! రక్షణసేయుము;
స్థిరమతిసమ్మతి, సునామ! ♦ సీతారామా? 47

క. హరియని కరి నినువేడఁగ;
మొరవిని చని, మకరిశీర్ష ♦ మునుచక్రమునన్;
నరికి, గజేంద్రునకవిరళ
సిరులిడిబ్రోవవె; సునామ! ♦ సీతారామా? 48

క. మందరమహీధ్రధరణా!
బృందావనసద్విహారణ! ♦ హిమఘృణివదనా!
నందవరపుత్ర ! సుగుణా!
సింధురనుతవిమలనామ! ♦ సీతారామా? 49

క. బృందారకపరివృఢనుత!
సౌందర్యైశ్వర్యసువృత! ♦ శంకరవిహితా!
కుందనిభదంతశోభిత!
సింధుశయన!సార్వభౌమ! ♦ సీతారామా ? 50

క. బృందారకవిగ్రహా! శ్రిత
బృందావన! చిన్మయాత్మ ! ♦ ప్రేమితసవనా !
బృందారకప్రత్యయితా!
సింధురపతిమదవిరామ! ♦ సీతారామా ? 51

క. బంధురయశోధురంధర !
సైంధవశిరవిదళితాస్త్ర! ♦ సైంధవవిహగా!
బంధుజనప్రియనిమా!
సింధుజహృత్పద్మధామ! ♦ సీతారామా ! 52

క. కుక్షిజగత్త్రియనిలయా!
రక్షితసురనికర! గోప♦రంజిత! యనఘా!
భక్షితఘోరదవానల!
శిక్షితరాక్షస! సునామ! ♦ సీతారామా ! 53

క. పక్షీంద్రవాహ నాచ్యుత!
యక్షీణబలప్రకాశ! ♦ యఖిలాశ్రితసం
రక్ష! కుచేలావన! కం
జేక్షణ! ఘనసత్యకామ! ♦ సీతారామా! 54

క. యజ్ఞంబు, యజ్ఞభోక్తయు,
యజ్ఞసుకర్తయునునీవె, ♦ యమలచరిత్రా!
యజ్ఞస్వరూప! శ్రితహిత!
శ్రీ జ్ఞానాభరణదామ! ♦ సీతారామా! 55

క. అజ్ఞానతమోభాస్కర!
సజ్ఞానసుధాబ్ధిపూర్ణ♦చంద్రోదయ! నే
నజ్ఞుఁడ; హరి! దరిఁజేర్పుము,
చిజ్ఞస్తుతస్వచ్ఛనామ! ♦ సీతారామా! 56

క. తల్లియుఁ, దండ్రియు, గురుపును,
యెల్లరు బందుగులు, మిత్రు♦లీవని మదిలోఁ
గొల్లగను నమ్మితిని, భ్రా
జిల్లాలితగుణలలామ! ♦ సీతారామా! 57

క. కాంచనహరిణముగా నే
తెంచి, తరులమధ్యఁదిరుఁగు ♦ తెక్కలిపోరుఁ
బొంచి, పృషత్కముచే, భ
ఞ్జించవె, నిజభక్తకామ! ♦ సీతారామా! 58

క. ధాటిగ నమర్త్యకోటిన్,
సూటిగనినుఁబోలుమేటి ♦ సూనృతుఁడెట;ము
మ్మాటికిలేడనిసాటెద;
చీటికిమాటికి; సునామ! ♦ సీతారామా! 59

క. దశకంఠకంఠలుంఠన!
శశిసమముఖ!దశరథసుత! ♦ సంభ్రమసహితా!
విశిఖనిహతాశరవ్రజ!
శిశిరాద్రిజవినుతనామ! ♦ సీతారామా! 60

క. జిష్ణు!హరి!విష్ణు!విధు!రో
చిష్ణు!స్వభు!కృష్ణ!కృష్ణ ♦ జీమూతనిభా!
యుష్ణమయూఖాబ్జాక్షా!
జిష్ణుస్తుత! ఖరవిరామ! ♦ సీతారామా! 61

క. నవ్యసుధారసమొల్కెడు;
శ్రావ్యంబగునీదునామ ♦ స్మరణమొనర్తున్;
యవ్యయ! శ్రీకౌస్తుభధర!
శ్రీవ్యాళేశ్వరశయాన! ♦ సీతారామా! 62

క. దివ్యమృదువాక్యనిధి! వే
దవ్యాసమహర్షివినుత!♦దరహాసయుతా!
భవ్యసుకుమారవిగ్రహ!
శ్రీవ్యాకోశాబ్జనయన! ♦ సీతారామా ? 63

క. విశ్వేశ్వరుండవీవే!
విశ్వసృష్టిత్వమీవె; ♦ విశ్వమునీవే;
విశ్వనుతుఁడవీవే; ల
క్ష్మీశ్వర! వైకుంఠధామ! ♦ సీతారామా! 64

క. ఈశ్వరివినుత! ముకుందా!
శాశ్వతసంతోషసహిత! ♦ సర్వమయాత్మా!
యైశ్వర్యములొసఁగుము; హ
రీశ్వరనుతమహితనామ! ♦ సీతారామా! 65

త్రిప్రాసము॥ క. పుణ్యజనసతతపోషిత!
పుణ్యజనసమూహనిహత! ♦ పురుషోత్తమ! శ్రీ
పుణ్యజనన! బ్రోవుము; భ్రా
జిన్యజనసమాననామ! ♦ సీతారామా! 66

క. శూర్పణఖాంతక యగ్రజ!
సర్వేంద్రవిభూషణాప్త! ♦ సదమలనామా!
హార్పతిసంకాశా! ననుఁ
జేర్పుము మీదరికి, రామ! ♦ సీతారామా? 67

క. అంభోజజాతజనకా!
గంభీరాకార! సూర్య ♦ గ్లాద్వయనయనా!
శుంభద్గుణ! ఫణిరాడ్వి
జృంభణ! ఘనభూమనామ! ♦ సీతారామా? 68

క. వాత్సల్యాంబుధి ! నీను, నా
హృత్సరసీజముననిల్పి ♦ హితమతిఁ బ్రణుతుల్,
సత్సుఖమునఁ జేతు, విప
శ్చిత్సంస్తవ దివ్యనామ ! ♦ సీతారామా ? 69

క. అపరాధములొనరించితి,
నపరిమితంబుగను, దేవ ! ♦ యవిశాంపిననుఁ ,
కృపచేఁ బ్రోవు, మఘనగ
నృపగారుడరూప ! రామ ! ♦ సీతారామా ! 70

క. రాకాశశాంక సమముఖ !
ప్రాకటగుణమణిగణాఢ్య! ♦ భ్రాజితచరితా!
కాకోదరరిపుపత్ర!హృ
షీకేశ!యయోధ్యధామ! ♦ సీతారామా! 71

క. **సుజనచయపోష**!కుజన
వ్రజకర్దమపూష!రత్న ♦ వరఘటితవిభూ
ష!జితదురితా!హరీ!మన
సిజశతప్రతిమానధామ! ♦ సీతారామా! 72

క. అశ్రాంతము త్వత్పదముల
వైశ్రవణస్తోత్ర!యనఘ! ♦ భక్తిఁ గొలుతుఁ;
నిశ్శ్రేయసంబొసఁగు; ప
క్షిశ్రేష్ఠతురంగ!రామ! ♦ సీతారామా! 73

క. వాస్తోష్పతినుతపదజల
జా, స్తోకసముజ్జ్వలప్రభాంగ! ♦ యనంతాంగ!
ఘస్తోమహరణ! సకలబు
ధస్తోత్రా! దితిజజైత్ర! ♦ సీతారామా! 74

ద్విప్రాసము॥ క. పన్నగశయనా! శ్రితయా
పన్నగశయఘటితభిదుర! ♦ ప్రవిమలశుభసం
పన్న! కరుణంజూడుమునను!
జెన్నగ క్షత్రియలలామ! ♦ సీతారామా! 75

క. సాంద్రశుభవీక్షణా! ని
స్తంద్రప్రతిభా! సురారి ♦ సమదోత్కటకుం
భీంద్రహరి! బ్రోవునను; రా
జేంద్రా! సౌందర్యసీమ! ♦ సీతారామా! 76

క. నీహారాహార్యజసుమ
నోహరప్రత్యయిత! వదన ♦ ద్యుతిజితచంద్రా!
యూహావలయకాలేశ్వర!
శ్రీహరి! కమనీయనామ! ♦ సీతారామా! 77

క. అర్ణవవిహరణ! విధు! దృ
క్కర్ణప్రభుశయన! సతత ♦ ఘనవైభవసం
కీర్ణ! సహస్రచ్ఛదవి
స్తీర్ణేక్షణ! భక్తకామ! ♦ సీతారామా! 78

క. వాయుసుతవినుతచరణా!
శ్రీయుత!హరి!వాసుదేవ! ♦ చిన్మయరూపా!
ధీయుత!కొలిచెద; ఘనసు
శ్రేయసములొసంగు; రామ ♦ సీతారామా! 79

క. దుష్టులశిక్షింపంగా
శిష్టులఁబాలనమొనర్ప ♦ స్థిరఁబుట్టవె యో
స్రష్టజనక! పలుమారులు;
సృష్టిస్థితిలయవిధాన! ♦ సీతారామా! 80

క. ఆల మొనర్పక దొంగగ
సాలముచాటుననునిల్చి ♦ సరగునవాలిన్
దూలించి సుగ్రీవునకు;సు
శీలా! పురమిడవె; రామ! ♦ సీతారామా! 81

క. ఆశుగహతాశరవ్రజ!
యాశుగప్రియతనయమాన♦సాంబుజమధుపా!
యాశుగప్రోవుమునను; సుకు
శేశయలోచన!సునామ! ♦ సీతారామా! 82

క. పంచశరజనక!శుభద!వి
రించిముఖత్రిదశపతుల ♦ శ్రితపోషిత!నా
సంచితకర్మంబులభ
జించి, శుభమిమ్మ రామ! ♦ సీతారామా ! 83

క. చిత్రశిఖండిసంస్తుత!
చిత్రశిఖండిజఘనప్ర♦సేవితచరణా!
చిత్రమృదుసద్గుణాకర!
చిత్రమయూఖాబ్జనయన! ♦ సీతారామా! 84

క. రావణుఁడుభూమిజనుగొం
పోవుతరి, జటాయువరసి ♦ పోరి మడియ, నెం
తే వగచి, వానికిడవే
శ్రీవర! కైవల్య పదవి♦ సీతారామా! 85

క. అన్నా మైథిలినిచ్చి, ప్ర
సన్నాత్ముని రాము వేడ ♦ సవ్యాంబన వే
తన్ను, మిముఁ జేరిశరణనఁ
జెన్నుగఁ బ్రోవవె; సునామ! ♦ సీతారామా! 86

క. "జగమెరిఁగిన బ్రాహ్మణునకు,
యగణితముగ, జందెమేల" ♦ యనుగతి హరి! చె
ప్పఁగవలెనె బ్రోచుటకు; వా
సిగననుమరచితె; సునామ! ♦ సీతారామా! 87

క. ఇంతైనమనసుకరుఁగదు;
యెంతనివినుతింతు; శాంత! ♦ ఇనకులకాంతా!
పంతమ నాపైఁ? బలుకవు;
చింత లడఁచిబ్రోవు; రామ! ♦ సీతారామా! 88

క. సినామామృతధారల,
నేనెప్పుడుగ్రోలు దర్ధ ♦ సిమిషంబైనన్
మానసనిభక్తిన్; విష్వ
క్సేనా! మహాసియభూమ! ♦ సీతారామా! 89

క. రంగ దరిభంగ! విహగతు
రంగ! సపర్యోత్సుకత్వ ♦ రంగ! వరాంగా!
రంగ! సదయాంతరంగా!
శృంగారగుణాభిరామ! ♦ సీతారామా! 90

క. శ్రీద! శరభంగమునినుత
పాద! మహామోద ! దివ్య ♦ భాసయశోసం
పాద ! మనోజ్ఞవిభా తుల
సీదళఘనభవ్యదామ! ♦ సీతారామా! 91

క. కేశవ! నారాయణ! వి
ష్ణూ! శౌనక, పుండరీక, ♦ శుకహృన్నిలయా!
హే శౌరి! బుధహిత! య
జ్ఞేశా! రిపునాశ ఈశ! ♦ సీతారామా! 92

క. అకలంకమహిత తేజా!
ప్రకటత్రిమూర్తిస్వరూప! ♦ ప్రణుతబిడౌజా!
సుకలాపకలాపా! కౌ
శికమఘనిర్వాహణదక్షు! ♦ సీతారామా! 93

క. రాధాధరబింబసుధా
మాధుర్యాస్వాదరక్తి ♦ మగ్నశుకేంద్రా!
సాధుహృదంబుధిచంద్రా!
శ్రీధృతిసాంద్రా! సునామ! ♦ సీతారామా! 94

క. పొక్కిలితమ్మిగలాఁడా
పక్కిహలుమాజోగునెక్కి ♦ పరుఁగిడుతేఁడా!
టక్కరిసోఁకుమసూడా!
చిక్కులఁబాపవె; సునామ! ♦ సీతారామా! 95

క. చక్కనిరూపముఁగనుఁగొన
మక్కువ నినుదిక్కటంచు; ♦ మరిబ్రహ్మగాల్;
మ్రొక్కుచుదిక్కులువెదకఁగఁ
జిక్క వృకరికైన; రామ! ♦ సీతారామా! 96

క. మిక్కిలి మక్కువఁ గూడఁగఁ
డక్కరి రక్కసపడంతి ♦ జాయ ననుజుచే
గ్రక్కునముక్కుఁజెవులఁదెగఁ
జెక్కింపవె; సుగుణధామ! ♦ సీతారామా! 97

క. అతిభక్తినొసఁగశబరీ
సతియెంగిలిపండ్లుతినియు; ♦ సాయుజ్యంబి
చ్చితివౌర; దానిపుణ్యము
క్షితిశక్యమె యెంచ; రామ! ♦ సీతారామా! 98

క. సేతుప్రబంధిం చెడితరిఁ
ప్రీతి నుడుతభక్తిసికత ♦ రేణువులనుమై
పూతగగాని యే తేరగఁ
జేత నిమురవెక్కొ ప్రేమ ♦ సీతారామా! 99

క. పూతనవిషయుతకుచయై;
యే తేరఁగఁ గపటమనుచు ♦ నెఱిఁగి దురాత్మన్
ఆతన్విని బడఁగూల్పవె;
చేతోముద మొదవ; రామ! ♦ సీతారామా! 100

క. వరభరతశాస్త్రపద్ధతి;
నరుదుగఁగాళీయఫణిఫణాంచితరత్నో
త్కరముపయిఁ జెల్లఁగుముద్దుల
సిరియడుఁగులదలఁతు; రామ! ♦ సీతారామా! 101

క. ప్రథితగుణ! "హరిఃఓమ్!" యని,
ప్రథమమునన్ నిన్నుఁ గూర్చి ♦ వ్రాసితిదీనన్
మధుకైటభారి! యఘముల
శిథిలమొనర్పుము; సునామ! ♦ సీతారామా; 102

క. వర చింతపల్లికులజుఁడ;
మురహర! శ్రీరామకృష్ణ ♦ మూర్తిన్ సుశాస్త్రిన్;
హరితసగోత్రుఁడఁ జెప్పితి;
సిరులిడినను బ్రోవు ప్రేమ! ♦ సీతారామా! 103

క. ఆపస్తంబసుసూత్ర
ద్దీపయజుశ్శాఖ;వింస ♦ తిప్రాబ్దనయః
ప్రాపిత; వైదికస్మార్త
శ్రీపుణ్యుఁడ;దివ్యనామ! ♦ సీతారామా! 104

క. గిరిభూరసేందుసంఖ్యను;
వరపింగళచైత్రశుద్ధ ♦ ప్రతిపత్తిసరవా
సరమున; హూణశకంబున;
స్థిరకృతమైతన రె;రామ! ♦ సీతారామా! 105

క. సుకవులగృహస్థమణినై;
సకలైశ్వర్యములభక్త ♦ సంతతికిడిబా
యక యాచంద్రార్కము భ్రా
జికశ్లాఘ్యత వెలయఁగాత; ♦ సీతారామా! 106

క. కందములష్టోత్తరశత
మందముగాఁ జెప్పిభక్తి♦నర్పించితి, నిం
పొందఁగఁగైకొని;సిరులం
జెందించుము నను; సునామ! ♦ సీతారామా! 107

క. ప్రాకృతకాంతా మోహి
న్యాకారసుధాప్రదాసు ♦ దర్శనదళిత
ద్భీకరఘనశిష్టతమా!
శ్రీకరమంగళము; రామ !సీతారామా! 108